నవతెలంగాణ
మెదక్ 1
ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడికి మెరుగైన వైద్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నట్లు తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి తెలిపారు. మండలంలోని ముత్తంగి గ్రామ పరిధిలో న్యూ టౌన్ కాలనీలో నివాసముండే కరీముద్దీన్ ఐదేళ్ల కుమారుడిని శుక్రవారం వీధి కుక్కలు దాడి చేసిన బాధిత కుటుంబాన్ని తెల్లాపూర్ కమిషనర్ సంగారెడ్డి శనివారం పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఐదు కుక్కలు దాడి చేసి తమ పిల్లవాడిని తీవ్రంగా గాయపరిచాయని తెలిపారు. అంగన్వాడి స్కూల్లో పనిచేసే మరో బాలుడిని సైతం అదే రోజు కుక్కలు కరిచాయని అంగన్వాడి కేంద్రం టీచర్లు కూడా ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ సంగారెడ్డి బాలుడికి మెరుగైన చికిత్స అందించేందుకు నారాయణగూడలోని ఆస్పత్రికి తరలించి రేబిస్ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. న్యూటౌన్ కాలనీలో కుక్కలకు వ్యాక్సినేషన్ వేయించినట్లు కమిషనర్ ఈ సందర్భంగా చెప్పారు. కాగా కరిచిన కుక్కలపై నెల రోజులపాటు నిఘా పెడుతున్నామన్నారు.

జహీరాబాద్‌లో విజిలెన్స్ దాడులు

అక్రమ గ్యాస్ సిలిండర్‌ల పట్టివేత



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండల కేంద్రంలో గల ఎస్ఆర్ఎం గ్యాస్ ఏజెన్సీలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ ఏజెన్సీలో భారీగా ఇతర కంపెనీ కమర్షియల్ సిలిండర్ల అక్రమ నిల్వ ఉన్నట్టు అధికారులు గుర్తించారు. 196 భారత్, ఇతర సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ నిల్వలపై ఆరాతీస్తున్నారు. పట్టుబడిన సిలిండర్లను జహీరాబాద్ పౌరసరఫరాల గోదాంకు తరలించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు ఏం స్వరూప, షాజోద్దీన్, సివిల్ సప్లై అధికారి బసవరాజు, ఆర్ఐ సాయికిరణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



వివాహ వేడుక కోసం మాజీ మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఉమన్నపూర్ బీఆర్ఎస్ గ్రామ నాయకులు, చాల్కి మాజీ ఎంపీటీసీ చంద్రన్న పాటిల్ తన కుమారుడి వివా హ వేడుకలో పాల్గొనాలని మాజీ మం త్రి హరీశ్‌రావుకు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావుతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రా వును శాలువాతో సత్కరించారు. వారితోపాటు స్థానిక నాయకులు ఉన్నారు.

భూ వివాదంలో తమ్ముడిని హతమార్చిన అన్న


నవతెలంగాణ-మునిపల్లి

భూ వివాదంలో సొంత అన్న చేతిలోనే తమ్ముడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చీలపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చీలపల్లి గ్రామానికి చెందిన మలకగౌని యాదయ్య, శివయ్య(37)లు అన్నదమ్ములు. వారి తండ్రి మృతి చెందగానే.. అతని పేరుపై గల భూమిని అన్న యాదయ్య పేరుపైకి చేసుకుని.. తమ్ముడు శివయ్యకు డబ్బులు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఆ డబ్బులను తరచూ అడుగుతుండడంతో యాదయ్య కోపోద్రిక్తుడయ్యాడు. ఈ క్రమంలోనే శుక్రవారం మద్యం మత్తులో తమ్ముడిని కింద పడేసి బండారాయితో తీవ్రంగా కొట్టాడు. కొన ఊపిరితో ఉన్న శివయ్యను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

రిమాండ్‌కు నిందితుడు..

శనివారం ఉదయం మల్కగౌని యాదయ్య బుదేరా చౌరస్తాలో పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. దాంతో మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్, సిబ్బంది అతన్ని పట్టుకొని విచారించగా.. శుక్రవారం జరిగిన నేరాన్ని ఒప్పుకున్నాడు. దాంతో అతడినిరిమాండ్‌కు తరలించారు. 12 గంటల లోపే నిందితుడిని పట్టుకొనుటకు చాక చక్యంగా వ్యవహరించని నిందితున్ని పట్టుకున్నందుకు కొండాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి వెంకటేష్ మునిపల్లి ఎస్ఐ ఏం.రాజేష్ నాయక్‌ని, కానిస్టేబుల్స్ ఎండి.హనీఫ్, పాండు, తుకారంలను అభినందించారు.

చేతబడుల పేరుతో కుటుంబంపై దాడి



నవతెలంగాణ-వట్‌పల్లి

చేతబడుల పేరుతో ఓ వ్యక్తి కుటుంబంపై అతడి సోదరుడే దాడికి పాల్పడ్డాడు. దాంతో తీవ్ర గొడవ జరగడంతో ఇరు కుటుంబాల వారికి గాయాలయ్యాయి. ఈ ఘటన పాల్వట్లలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తిరుమలేష్, సునీత దంపతులు వారి పిల్లలతో శుక్రవారం రాత్రి ఇంట్లో భోజనం చేస్తుండగా.. అతని తమ్ముడు మల్లేశం, అతని భార్య సునీత, ఆడపడుచులు సురేఖ, అనిత, మంజుల, ప్రమీల, మహేశ్వరి, రేణుక, సురేష్, లింగయ్యతోపాటు.. ఆడపడచుల భర్తలు, బావలు మూకుమ్మడిగా తిరుమలేష్ ఇంటిపై దాడి చేశారు. తిరుమలేష్, అతని భార్యను బయటికి లాగి దాడికి పాల్పడ్డారు. తమ కుటుంబలోని పెద్దలకు, పిల్లలకు ఆరోగ్యం బాగా ఉంట లేదని.. దానికి వారే కారణమంటూ దాడి చేశారు. ఈ క్రమంలో వారు కూడా ఎదురు దాడి చేశారు. దాంతో ఇరు కుటుంబాల వారికి గాయాలయ్యాయి. అనంతరం ఇరు కుటుంబాల వారు ఒకరికొకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విట్టల్ తెలిపారు.

ఎర్రవరం గ్రామంలో దొంగతనం

28 తులాల బంగారం, 1.60 లక్షల నగదు అపహరణ

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని ఎర్రరం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు గ్రామంలోని శేషారెడ్డి ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఇంట్లోని 28 తులాల బంగారం, రూ.1.60 లక్షల నగదు అపహరించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గత వారం రోజుల క్రితం తన భార్యకు అనారోగ్య సమస్యలతో గ్రామం నుంచి హైదరాబాద్ వెళ్లగా.. ఇదే అదునుగా చూసిన దొంగలు ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. శనివారం ఉదయం విషయం తెలవడంతో జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ పాండు లు అక్కడ చేరుకొని విచారణ చేపట్టారు. క్లూస్ టీం జాగిలాలు రప్పించి విచారణ చేపట్టారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఇటీవల కొంత భూమిని కొనుగోలు చేసి, బంగారం తాకట్టు పెట్టి డబ్బులు కడదామని అనుకున్నట్లు బాధితుడు తెలిపారు. ఇంతలోనే దొంగలు బంగారాన్ని దోచుకోవడంతో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.



శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-పుల్కల్

పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని సింగూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణాచారి అన్నారు. పాఠశాలలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. విద్యార్థులు 10 /10 జీపీఏ మార్కులు సాధించేలా తాము చూస్తున్నామని.. ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక టీచర్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన స్నాక్స్, ఉడకబెట్టిన శనగలు, పండ్లు, జావా లాంటివి ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూద ర్శనం, దత్తురావ్, సత్యం, ప్రసాదశర్మ, ప్రహలాద్. సులోచన, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన సీఆర్పీలకు నివాళ్లు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మెదక్ జిల్లా చేగుంట మండలం జెడ్పిహెచ్ఎస్ మక్కరాజిపేట కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న ఇద్దరు సిఆర్పిలు రమేష్, ఎర్ర శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. దాంతో న్యాల్కల్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం నల్లబ్యాడ్జీలతో వారికి నివాళ్లర్పించారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ రవి, మోహన్, సిఆర్పిలు రవీందర్, గోపాల్, విశ్వనాథం, రాజు, మానిక్, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల జోరు ఊపందుకున్న ప్రచార తంతు

- ఆత్మీయ సమ్మేళనాల పేర అభ్యర్థుల ప్రచారం
- పట్టభద్రుల బరిలో 56 మంది, ఉపాధ్యాయ బరిలో 15 మంది
- తొలి ప్రాధాన్యత ఓటు కోసం ప్రయత్నాలు
- 27న పోలింగ్...మార్చి 3 ఓట్ల లెక్కింపు
- పట్టభద్రులకు 102...ఉపాధ్యాయులకు 72 పోలింగ్ కేంద్రాలు
- ఎన్నికల నిర్వహణకు అధికారుల ఏర్పాట్లు

ఉమ్మడి మెదక్ జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు

జిల్లా	పురుషులు	మహిళలు	మొత్తం	పోలింగ్ కేంద్రాలు
సంగారెడ్డి	14437	6765	21202	40
సిద్దిపేట	20922	10624	31546	40
మెదక్	8533	3420	11953	22

ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యాయ ఓటర్లు

జిల్లా	పురుషులు	మహిళలు	మొత్తం	పోలింగ్ కేంద్రాలు
సంగారెడ్డి	1485	1103	2588	28
సిద్దిపేట	1948	515	3052	23
మెదక్	766	1104	1281	21

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉత్తర తెలంగాణలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇప్పటికే నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్ల చుట్టు తిరుగుతున్నారు. తొలి ప్రాధాన్యత ఓటుతో పాటు రెండో మూడో ప్రాధాన్య ఓటును వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ అభ్యర్థులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం మూడు జిల్లాల కలెక్టర్లు, ఆర్డీఓలు, ఇతర మండల స్థాయి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రెండు నియోజకవర్గాల్లోనూ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా పోటీలో నిలిచారు. కాంగ్రెస్, బీజేపీ, ఇతర రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల నాయకులు సైతం ప్రచారం చేస్తున్నారు. ఉపాధ్యాయ అభ్యర్థుల్లో యూటీఎఫ్, పీఆర్‌టీయూ, తపస్ అభ్యర్థులు ప్రచారంలో ఉన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఓటర్లు

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ దగ్గరపడుతోంది. నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి మెదక్ జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో 64701 మంది ఓటర్లున్నారు. జిల్లాల వారిగా చూస్తే సంగారెడ్డి జిల్లాలో 21202 మంది, సిద్దిపేట జిల్లాలో 31546 మంది, మెదక్ జిల్లాలో 11953 మంది గ్రాట్యుయేట్ ఓటర్లున్నారు. అదే విధంగా ఉపాధ్యాయ నియోజకవర్గం పరిధిలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 6921 మంది ఉపాధ్యాయ ఓటర్లున్నారు. జిల్లాల వారిగా సంగారెడ్డి జిల్లాలో 2588 మంది, సిద్దిపేట జిల్లాలో 3052, మెదక్ జిల్లాలో 1281 మంది ఓటర్లున్నారు.

పోలింగ్ కేంద్రాల గుర్తింపు

కరీంనగర్, మెదక్, నిజాబాబాద్, అదిలాబాద్ నియోజకవర్గం పరిధిలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయ ఓటర్లు ఓటు వేసేందుకు వీలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 7 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రులైన ఓటర్లు ఓటు వేసేందుకు 102 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఎన్నికల నిర్వహణ కోసం మూడు జిల్లాల కలెక్టర్లు రిటర్నింగ్ అధికారులుగా ఆర్డీఓలు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఉంటుంది. ఎన్నికల్లో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సవ్వంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఊపందుకున్న ప్రచారం

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. నామినేషన్లు, ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాల్ని ప్రకటించారు. పట్టభద్రుల నియోజకవర్గం బరిలో 56 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో 10 మంది వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులుగా పోటీ చేయగా 46 మంది స్వతంత్రులుగా పోటీలో నిలిచారు. ఉపాధ్యాయ నియోజకవర్గం పరిధిలో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. యూటీఎఫ్, పీఆర్‌టీయూ, తపస్‌తో పాటు ఇతర ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పట్టభద్రుల నియోకజవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధిపతి నరేందర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. బీజేపీ నుంచి అంజిరెడ్డి, ఇతర పార్టీల నుంచి కొందరు నిలిచారు. ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాల పేరిట మూడు జిల్లాల్లోనూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమకు అనుకూలమైన ఓటర్లను సమీకరిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

27న పోలింగ్...మార్చి 3న ఓట్ల లెక్కింపు

ఉత్తర తెలంగాణ పట్టభద్రుల, ఉపాధ్యాయ రెండు నియోజకవర్గాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కోసం ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 27న పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పోలింగ్ బాక్సుల్ని కౌంటింగ్ కేంద్రానికి తరలిస్తారు. కరీంనగర్ కేంద్రంగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ జరుగుతుంది. పోలింగ్, ఓట్ల లెక్కింపు సవ్యంగా సాగేందుకు అవసరమైన ఎన్నికల సిబ్బందితో పాటు భారీ పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేస్తున్నారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

కేసీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం రోజున వృక్షార్చన పేరుతో మూడు మొక్కలు నాటలని బీఆర్ఎస్ శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హరితహారం పేరుతో తెలంగాణను ఆకుపచ్చగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వృక్షాలతో మానవ మనుగడ ఉందని, వాటిని పెంచుకుంటూ పరిరక్షించా లన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో స్థిరమైన పాలనను అందించడంలో సఫలం అయ్యారన్నారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చిన తాము సిద్ధంగా ఉన్నామని.. భయపడే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహి ంచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, నక్క నాగరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, కార్యదర్శి నర్సింలు, గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విష్ణు, నాయకులువిఠల్, జలందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

గీతంలో అధునాతన పరిశోధన, ఆవిష్కరణలకు ఒప్పందం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఫార్మాస్యూటికల్స్, కెమికల్ సైన్సెస్ రంగాల్లో అధునాతన పరిశోధన, ఆవిష్కరణలను పెంపొందించే దిశగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం యత్నిస్తోంది. అందులో భాగంగా నాలుగు దేశ, విదేశీ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలను కుదు ర్చుకుంది. ఇండియా-చైనాలో ఉన్న శరణ్ కెమికల్ టెక్నాలజీ, ఇన్నాచురా సైంటిఫిక్, విజయ్ రేఖ లైఫ్ సైన్సెస్, రికీ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో ఈమేరకు అవగాహన కుదుర్చుకుని, ఒప్పందాలపై విడి విడిగా సంతకాలు చేసింది. ఔషధ ఆవిష్కరణ, నూతన సూత్రీకరణ (ఫార్ములేషన్) అభివృద్ధి, రసాయన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించి, ఫార్మా స్యూటికల్ సైన్సెస్‌లో మార్గదర్శక పరిశోధనలకు కొత్త అంశాలను సృష్టించడం ఈ సహకారం లక్ష్యం. ఈ భాగస్వామ్యం కింద, గీతంలోని మౌలిక సదుపాయాలు, గ్రంథాలయం వంటి సౌకర్యాలను పరిశ్రమ నిపుణులు వినియోగించుకోవచ్చు. అలాగే జ్ఞాన మార్పిడిని మెరుగుపరచడానికి వర్క్ షాపులు, సెమినార్లు, ఆతిథ్య ఉపన్యాసాలను పరిశ్రమ వర్గాల చేయ్ూతతో ఏర్పాటు చేస్తారు. దీనికి అదనంగా, పరిశ్రమ భాగస్వాముల పరిశోధన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి పరీక్ష, విశ్లేషణ, సాంకేతిక సంప్రదింపుల వంటి సేవలను గీతం అందిస్తుంది. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు విభిన్న ఔషధ లక్షణాలతో కూడిన నూతన సూత్రీకరణల పరిశోధన, అభివృద్ధిపై కలిసి పనిచేయడానికి విద్యా, పరిశ్రమ వర్గాలు రెండూ అంగీకరించాయి. ఈ అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్. కుమార్, ఇతర అధ్యాపకులు హాజరు కాగా, పరిశ్రమ ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్ తళ్లూరి, డాక్టర్ సంజయ్ మెంహతా, డాక్టర్ శరణబసప్ప, డాక్టర్ నందన్ కుమార్ తదితరులు ప్రాతినిధ్యం వహించారు. కాగా ఈ కార్యక్రమాన్ని ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ శ్రీకాంత్ సమన్వయం చేశారు.

డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు నిరవధిక సమ్మెలు



నవతెలంగాణ-గుమ్మడిదల

డంపింగ్ యార్డ్ ఎత్తివేసేఅంతవరకు సామరస్యంగా గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వివిధ రూపాల్లో నిరసనలు, నిరవధిక సమ్మెలు కొనసాగిస్తామని మండల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ జైపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మండలంలోని ప్యారానగర్ డంపింగ్ యార్డ్ నిలిపివేసేంతవరకు నిరవధిక సమ్మెలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఈ రైతులను దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయనల్నారు. లేని పక్షాన పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్‌ను ఎత్తేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

మరోపక్క 11వ రోజు మైనార్టీ పిల్లలు, మహిళలతో నిరవధిక సమ్మెను నిర్వహించారు. మహిళలు ప్రధాన రహదారుల గుండా నిరసన వ్యక్తం చేస్తుండగా.. మహిళా పోలీసులు లేకుండానే పోలీసులు వారిని అడ్డుకున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే.. రాణి రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకొని డంపింగ్ యార్డ్ ఏర్పాటును ముట్టడిస్తామని మహిళలు హెచ్చరించారు. కాగా లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందంటూ స్థానిక ఎస్సై మహేశ్వర్ రెడ్డి మహిళలతో మాట్లాడడంతో వారు సామరస్యంగా వెనుతిరిగారు.

స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కానుకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠాలు బోధిస్తుంటే పట్టలేని ఆనందం కలిగిందన్నారు. విద్యార్థులు అధ్యాపకులుగా ఎదగాలన్న కుతూహలంతో చదివి వారి ఆశ నెరవేర్చుకునే దిశగా పయనించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులుగా జైఅంకిత, కలెక్టర్‌గా టి.లక్ష్వార్య, డీఈవో గా జై మధు, టి శృతి, బి హర్షిత్, ఎస్ మీనా, ఉపాధ్యాయులుగా వ్యహరించారు. అర్చన, రాకేష్, సాత్విక, రామచంద్రన్, సందీప్, జస్వంత్, నరసింగరావు, మనిషా, శైలజ, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.

ప్యారానగర్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి

జనవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమైన ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని.. జనవాసాలకు దూరంగా పర్యావరణానికి నష్టం లేని ప్రాంతాలను రాష్ట్రప్రభుత్వం పరిశీలన చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చుక్క రాములు హాజరై మాట్లాడుతూ.. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పర్యావరణానికి నష్టం కలిగే విధంగా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టడం సరైనది కాదన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దుకు వ్యతిరేకంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తున్నారన్నారు. జనవసాలకు దూరంగా నష్టం లేనటువంటి ప్రాంతాలను ప్రభుత్వం ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని పక్కన పెట్టిందన్నారు. రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు ఇళ్ల స్థలాలు భూ సమస్యలతో పేద ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటునారన్నారు. ఇస్తామని చెప్తున్నా.. ఆచరణకు నోరు పోవడం లేదన్నారు. అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే చేయాలన్నారు. రైతు భరోసా రాని రైతులకు వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలకు వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజ్, జిల్లా కార్యదర్శివ ర్గ సభ్యులు అతిమేల మానిక్, కె.రాజయ్య, బి.రాంచందర్, ఎం.నర్సిం లు, జిల్లా కమిటీ సభ్యులు వి. ప్రవీణ్, నాగేశ్వర్ రావు, ఎం. రేవంత్, విద్యాసాగర్, కృష్ణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహాల ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు కులాంతర వివాహాలు కుల రహిత సమాజ స్థాపనకు బాటలు వేస్తాయని.. కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణకు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) అధ్వర్యంలో సంగారెడ్డి సుందరయ్య భవన్‌లో కులంతార వివాహితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆ సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కులాంతర వివాహాల జంటలను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ భారతదేశంలోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాజస్థాన్ అసెంబ్లీ ప్రత్యేక రక్షణ చట్టం కోసం తీర్మానం చేసిందన్నారు. రాజ్యాంగమే కుల నిర్మూలనకు తన లక్ష్యంగా ప్రకటించుకుంటే దానిని అమలు జరిపే పాలకులు మాత్రం వాటి ప్రోత్సాహం పట్ల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారన్నారు. కులంతార వివాహాల ప్రోత్సాహం కేవలం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మాత్రమే జీవో నెంబర్ 12 ద్వారా రెండు లక్షల యాభై వేలు ఇస్తున్నదని.. బిసి, మైనార్టీ, ట్రైబుల్ డిపార్టెంట్లు ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక శాతం ప్రాధాన్యత ఇవ్వాలని.. ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కులంతర వివాహాల్లో తారతమ్యాలు లేకుండా తాను పుట్టిన కులంకాకుండా వేరే ఏ కులంలో వివాహం చేసుకున్నా.. ఆ జంటలందరికీ రూ.10 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితుల పై దాడులు రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయన్నారు. సగటున ప్రతిరోజు ఐదు దాడులు జరుగుతున్నాయని.. దాంతో దళితులపై దాడుల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఆరో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కృష్ణ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది కె.సుభాష్, సామాజిక ఉద్యమ కారుడు జి.బస్వరాజు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, దాస్, కెజికెఎస్ జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు దత్తు నితిన్, కులాంతర వివాహిత జంటలు వెంకట్ సుమలత అనిల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను తక్షణమే డ్యూటీలోకి తీసుకోవాలి

సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట ప్రాంతంలో గల ఎంఆర్ఎఫ్ (ఏపీఎల్) పరిశ్రమలో గత నాలుగేండ్ల నుంచి పని చేస్తున్న కార్మికులను అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమని.. వారిని తక్షణమే డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎంఆర్ఎఫ్ యాజమాన్యం కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి వారిని డ్యూటీల నుండి తొలగించడం దుర్మార్గమన్నారు. గత నాలుగేండ్ల నుంచి కంపెనీ అభివృద్ధి కోసం అహర్ని శలు కష్టపడ్డ కార్మికులను ఎలా తొలగిస్తారని యజమాన్యాన్ని ప్రశ్నించారు. ఎంఆర్ఎఫ్ యజమాన్యం ఇష్టానుసారంగా ప్రవర్తించడం.. కార్మిక చట్టాలను నిర్ధాక్షణంగా ఉల్లంఘించిందన్నారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. సమస్య గురించి కార్మికులు అడిగితే వారిని డ్యూటీ నుంచి తొలగించడం అన్యాయమన్నారు. యాజ మాన్యం కార్మికుల గొంతు నిర్ధాక్షణంగా తొక్కుతున్నదన్నారు. తొలగించిన కార్మికులను తక్షణమే డ్యూటీలోకి తీసుకొని కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ అంకెనపల్లి ప్లాంట్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com


చిట్టి బాబుకు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

17వ వార్డు పరిధిలోని నల్ల పోచమ్మ ఏరియాలో కాలనీవాసులు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబుకు శనివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కాలనీ ఆవరణలో ఆయనకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ.. ఐదేళ్ల కాలంలో కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. భవిష్యత్తులో కూడా కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. వారి అభిమానాలు భవిష్యత్తులో ఉండాలని ఆకాంక్షించారు. 17వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రతి ఒక్కరికి చేదోడు వాదోడుగా ఉంటానని హామీని ఇచ్చారు.

విగ్రహ ప్రతిష్ట కోసం మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మంజునాథ స్వామి, పార్వతి, నందీశ్వర, గణపతి విగ్రహ సహిత ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరు కావాలని శనివారం మంజు నాథ స్వామి ఆలయ కమి టీ నిర్వాహకులు, జోగిపేట సంఘం అధ్యక్షులు వర్కల అశోక్ శివరంజని దంపతులు మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి హాజరవు తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యేకి ఆహ్వానం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

విగ్రహ ప్రతిష్టకు రావాలని కోరుతూ బొల్లారం శ్రీరామ్‌నగర్ కాలనీ శ్రీ బసవలింగేశ్వర స్వామి ఆలయ కమి టీ సభ్యులు హనుమంత్‌రెడ్డి ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని శనివారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 23వ తారీకు విగ్రహ ప్రతిష్టకు రావాలని విజ్ఞప్తి చేశారు. కాగా తప్పకుండా వస్తాను అని కమిటీ సభ్యు లకు ఎమ్మెల్యే మాట ఇచ్చారని.. అందుకు కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎల్‌ఓసీని అందించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



నవతెలంగాణ-జహీరాబాద్

న్యాల్కల్ మండలం మామిడ్గి గ్రామానికి చెందిన బిపాషా బీ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. అయితే ఆమెకు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5లక్షల ఎల్వోసీ మంజూరు అయింది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు శనివారం ఆ ఎల్వోసీని బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.

సొంత నిధులతో బోరు వేయించిన గౌస్



నవతెలంగాణ-కంది

మండల కేంద్రమైన కంది గ్రామ పంచాయతీ నాలుగో వార్డులో నీటి కొరత ఉండటంతో మాజీ వార్డు మెంబర్ ఎండి గౌస్ తనసొంత నిధులతో శనివారం బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగో వార్డు ప్రజలు నీళ్ల కోసం ఇబ్బం దులు పడుతున్నారన్నారు. అందుకని సొంత నిధులతో బోరు వేసి ప్రజల దాహం తీర్చాలని నిర్ణయించుకుని.. బోర్ వేయించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, మురళీధర్ రెడ్డి, జంగయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా రోడ్డు పనులు



నవతెలంగాణ-మనూర్

బీదర్ నుంచి మనూర్ మీదుగా నిజాంపేట్ వరకు జాతీయ రహదారి పనులను ఆర్ఎంఎస్ కాంట్రాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపడుతున్నారు. కాల్వట్ నిర్మాణం, మొర్రం వేయడం వంటివి చేస్తూ వెంటనే కంకర కూడా వేస్తున్నారు. ఆపకుండా పనలు జరుగుతుండడంతో..త్వరలోనే రోడ్డు అందుబాటులోకి వస్తుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ చేస్తూ నాణ్యతా లేమి లేకుండా పనులు చేయిస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.1,20,000 విరాళం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఈదుల నాగులపల్లి మాజీ వైస్ చైర్మెన్ రాములు గౌడ్ లక్షా ఇరవై వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రజలను ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి అంకిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మంద రమేష్, ఏర్పుల లింగం, బండి శ్రీకాంత్ గౌడ్, బొంతపల్లి, బ్రహ్మేందర్ గౌడ్, బ్రహ్మేందర్, నర్సింగ్ రావు ,భాస్కర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పశువులకు ముందస్తుగా టీకాలు వేయంచాలి



నవతెలంగాణ-ఝరాసంగం

పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని.. గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని మండల పశు వైద్యాధికారి హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ, డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం, ఎస్ఎఫ్‌జీ బ్యాంకు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువైద్య శిబిరాలతోనే పశుసంపద అభివృద్ధి చెందుతుంద న్నా రు. పాల ఉత్పత్తి పెంచుకోవాలని పాడి పశువులు అభివృద్ధి చెందాలంటే పోషకాలు గల దాన, మేత, మినరల్ మిక్చర్ పశువులకు అందించాలన్నారు. తద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందని డీడీఎస్ కృషి విజ్ఞాన శాస్త్రవేత్త కైలాష్ పేర్కొన్నారు. శిబిరంలో గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టల నివారణ, సన్న జీవులకు షిప్యాక్స్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జున య్య, ఓఎస్ క్రిష్ణ, భాగప్ప, శివకుమార్, రాములు, బ్యాంకు సభ్యులు విశ్వనాథ్, రవి,మాణిక్,రాకేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కార్యచరణపై సమావేశం



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఈనెల 27వ తేదీ జరిగే పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి కార్యాచరణపై ముఖ్య నాయకులతో శనివారం గంగ్వార్‌లో బీజేపీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ ఎన్నికల నాయకులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్లేష్, నాయకులు జగన్, ఓంకార్, డప్పుర్ విష్ణు, పాండు పటేల్, నవీన్ , తదితరులున్నారు.


విద్యార్థులు ఉన్నచోటే ఉపాధ్యాయులను ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పోస్ట్ వేకెన్సీతో సంబంధం లేకుండా విద్యార్థులు ఉన్నచోటే ఉపాధ్యాయులను ఇవ్వాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ అన్నారు. ఈ మేరకు డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌లో డీఈఓ వెంకటేశ్వర్‌కు టీపిటిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండి ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల్లో వెకెన్సీతో సంబంధం లేకున్నా పోస్టు ఇచ్చి ఆ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.. ఈ విషయంలో క్లారిటీ వచ్చేదాకా కౌన్సెలింగ్ ఆపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి కౌన్సెలింగ్‌కు సహకరించాలని, పూర్తి అయ్యాక అవసరమున్న పాఠశాలలకు వర్క్ అడ్జస్టమెంట్ ద్వారా ఉపాధ్యాయుల కొరత తీరుస్తామని డీఈఓ హామీ ఇచ్చారన్నారు.

ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని కెబీఆర్ కాలనీలో కె.శ్రీనివాస్ రావు కన్నె స్వామి ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజను శనివారం ఘనంగా నిర్వహించారు. శివ శ్రీ సతీష్ గురు స్వామి ఆశీస్సులతో ఈ మహాపడిపూజ జరిగింది. మహా పడిపూజ అనంతరం అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ రవిందర్ రెడ్డి, కొలన్ నరేందర్ రెడ్డి, నాగార్జున చార్యులు, సన్నిధానం గురుస్వాములు మల్లేష్ రెడ్డి, సంగమేశ్వర్, ఈశ్వర్, శివ స్వాములు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

ఘనంగా 286వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి అనుసరణీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడు తూ.. నియోజకవర్గంలోని బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించామన్నారు. సొంత నిధులతో నియోజ కవర్గ పరిధిలోని రాళ్ల కత్వ తాండ, ఐలాపూర్ తాండ, వెలి మెల తాండ, కొల్లూరు తాండ లలో సేవాలాల్ మహారాజ్ ఆలయాలను నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మండల విద్యాధి కారులు పి.పి. రాథోడ్, నాగేశ్వర్ నాయక్, బల్దియా డిప్యూటీ కమిషన ర్ సురేష్, నాయకులు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చిట్కుల్‌లోని తన నివా సంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సంత్ సేవాలాల్ చేసిన కృషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. అలాంటి మహనీ యుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంగ్రామ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, దేవదాస్ మహారాజ్ విచ్చేశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి.. ఎమ్మెల్యే ఇంటి నుంచి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో బంజారా యువకులు, నాయకులు, ప్రజాప్రతినిధు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాద్వార్ తాండాలో ఎస్టీ సెల్ నాయకులు సర్దార్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు ప్రకటించా లని తాండ పెద్దలు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో పూజారి లక్ష్మన్ నాయక్, తాండ నాయక్ గేమ్యా నాయక్, తాండా కారోభరి తాన్య నాయక్, వారితోపాటు తాండ పెద్దలు విట్టల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : నాగలిగిద్ద, మనూర్ మండలాల పరిధిలోని తాండాల్లో సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తాండావాసులందరు కలిసి ర్యాలీ నిర్వహించారు.సేవాలాల్ చిత్రపటానికి పూల మాల వేసి భోగ్ బండర్ చేసి అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో తాండావాసులు రాజు, రాందాస్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సంత సేవాలాల్ మహారాజ్ సామాన్యుడిగా పుట్టి.. అసామాన్యుడుగా ఎదిగి ఎనలేని కీర్తిని ఆర్జించారని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్ డాక్టర్ పి మురళీకృష్ణ అన్నారు. లిపి లేని బంజారా భాషను ఒక క్రమ పద్ధతి ప్రకారం మార్చి అందరూ సరళంగా మాట్లాడినట్టు చేశారని కొనియాడారు.మతమార్పిడిలు, మద్యపానం, ధూమపానం, మొదలగు వాటికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. జంతుబలిని తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అందరూ శాంతి మార్గంలో ముందుకు సాగాలన్నారు.

జహీరాబాద్ : క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదేశాలతో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామ రవికిరణ్, పార్టీ మాజీ మం డలాధ్యక్షులు ప్రభు యాదవ్, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, మ హిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, పద్మజ,బీసీ సెల్ అధ్యక్షు లు అమిత్‌కుమార్,మాజీసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా బంజారానగర్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జెండావిష్కరణ చేసి తదనంతరం బంజారా భవన్‌లో భోగ్ బండార్ నిర్వహించి సంత్ సేవాలాల్ మహారాజ్ జెండావిష్కరణ చేశారు. జహీరాబాద్‌లోని భవాని మందిర్ నుంచి భారీ ఊరేగింపుగా శోభాయాత్ర సాగింది. వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, బంజారా స్త్రీల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు హౌజింగ్ బోర్డులో గల బంజారా భవన్‌కు ర్యాలీ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ గోవింద్ మహారాజ్‌తో పూజా కార్యక్రమాలు నిర్వహించి మహారాజ్ బంజారా ప్రజలకు హితభోద చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాజు బానోత్, గోవింద్ మహారాజ్, జహీరాబాద్, డాక్టర్.తులసిరామ్ రాథోడ్, జహీరాబాద్ కోర్టు పీపీ సుభాష్ రాథోడ్, జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి , తహసిల్దార్ రవీందర్ ,బంజారా భవన్ చైర్మన్ మోతిరామ్ రాథోడ్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్ బానోత్, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ముస్లిం మైనారిటీ సహోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అయూబ్, మజీద్, అక్బర్, రషీద్, సయ్యద్ షంషీర్ అలీ, నశీర్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట పట్టణంలో సేవాలాల్ మహారాజ్ ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ వరకు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భోగ్ బండార్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అందోల్ తహసిల్దార్ విష్ణు సాగర్, టీబీఈఎస్ఎస్ సంగారెడ్ జిల్లా అధ్యక్షుడు మంజ్యా నాయక్, టీబీఈఎస్ఎస్ జోగిపేట అధ్యక్షులు దేవీసింగ్, డీఆర్‌డీఓ డైరెక్టర్ బాల్ సింగ్ నాయక్, ఏడీఈ డిపార్ట్మెంట్ పండరి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 20వ మాజీ కౌన్సిలర్ చందర్ నాయక్ , ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హరి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండల కేంద్రమైన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. కూరగాయల మార్కెట్ రోడ్డు మీదుగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సమీపంలోని సేవాలాల్ విగ్రహం వరకు డీజేతో..ఆటాపాటలతో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్‌గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, పిర్ నాయక్, ఎన్ఎస్‌యూఐ అందోల్ నియోజకవర్గం అధ్యక్షులు ఖాజా అందు, నియోజకవర్గ వికలాంగుల ఉపాధ్యక్షులు సుభాష్, మంచిర్యాల తండా మాజీ సర్పంచ్ దీప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకులంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పాఠశాల బృందం ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో భాగంగా బోగ్ బండార్, పూజ కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టారు. ఈ సందర్భంగా బంజారా నృత్యాలు ప్రత్యేకంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య అధ్యాపక బృందం విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండాపూర్ : మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్య జగదీష్ నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుగా పరిగణించాలన్నారు. భవాని మాతా సేవాలాల్ మహారాజ్ మందిరంలో పూజ కార్యక్రమంతో పాటు, బైక్ ర్యాలీని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, భవాని మత సేవాలాల్ మహారాజ్ గుడి పూజారీలు తదితరులు పాల్గొన్నారు.














పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని, అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఐసీసీ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల అభివృద్ధి పనులపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికయ్యాయన్నారు. ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు.సర్వశిక్షాభియాన్, పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు హోలిస్టిక్ గా అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్ వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలన్నారు. సర్వశిక్షాభియాన్ పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్, పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతీ అభివృద్ధి కార్యక్ర మాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తీ చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతా వరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఈఈపీఆర్ జగదీశ్, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు, హెల్పర్లకు డిసెంబర్, జనవరి నెల జీతాలు ఇప్పటివరకు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. తక్షణమే జీతాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సీడీపీఓ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ.. కేవలం జహీరాబాద్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచర్లకు హెల్పర్లకు మాత్రమే బ్యాంకు సమస్య వుందనే కారణంతో వేతనం చెల్లించలేదన్నారు. ఇది సరికాదని.. తక్షణమే వేతనాలు చెల్లించాల న్నారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తావన్నారు. కాగా సోమవారం వరకు వేతనాలపై క్లారిటీ ఇస్తావని సీడీపీఓ చెప్పారు. అయితే అప్పటికి కూడా రాకుంటే ఛలో కమిషనరేట్ (హైదరాబాదు) నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ జహీరాబాద్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాగమణి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి గౌరమ్మ, జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌తో సృజనాత్మక పెరుగుతుంది



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సైన్స్ ఫెయిర్ వల్ల సృజనాత్మకత, ఆలోచన శక్తి పెరుగుతుందని.. విద్యార్థులకు కొత్త కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయని నెక్సస్ పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్‌చారి, బి.కిషన్ అన్నారు. పట్టణంలోని నెక్సస్ టెక్నో స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్‌ను శనివారం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలు చూసి అభినందించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. సైన్స్ అనేది విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రపు ప్రయోగాలు, పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలు ప్రదర్శించే ఒక మంచి వేదిక అని.. ఇది విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాత్మక ఆలోచన విధానం, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెంపొందించేందుకు సహాయపడుతుందన్నారు. క్రిటికల్ థింకింగ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ పెరుగుతాయని, ప్రతిభను ప్రపంచానికి చాటుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి, ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. వార్షిక పునర్ ఉచ్చరణ మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం ప్రారంభ పరేడ్‌కు ఎస్పీ హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 305 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ అధికారులు, సిబ్బందికి శనివారం నుంచి 15-రోజుల పాటు ప్రాథమిక శిక్షణను గుర్తు చేశారు. ప్రతి రోజు ఉదయం ఫిజికల్ ట్రైనింగ్, పెరేడ్, మాబ్ ఆపరేషన్, లాఠీ డ్రిల్, ఆయుధాలపై శిక్షణ, నాకబందిలో పాటించాల్సిన మెళకువలు, ఇలా మారుతున్న సామాజానికి అనుగుణంగా విధి నిర్వాహణలో ఏవిధంగా నడుచుకోవాలని, వృత్తిరిత్యా నైపుణ్యతపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దాంతో పాటు ఆర్మ్‌డ్ సిబ్బంది వివిధ కేసుల లో నేరస్తులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టేటప్పుడు ఏ,ఎ కేసులలో దోషులను సంకెళ్ళు వేయవచ్చు, విఐపి, వివిఐపి, సెక్యూరిటీ, ఎస్కార్ట్ చేసేటప్పుడు పాటించాల్సిన మెలకవలు తదితర అంశాలపై శిక్షణ తరగతులు అందించడం జరుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతీ రోజు వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్నెస్‌ను కాపాడుకోవాలన్నారు. ఈ 15 రోజుల మొబిలైజేషన్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్‌లు ప్రకటించడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమంలో ఎఆర్ డియస్పీ నరేందర్, ఆర్ఐ లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, శ్రీనివాస్ రావ్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ డ్రైవర్లకు రూ.19,500 వేతనమివ్వాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మున్సిపల్ డ్రైవర్లకు రూ.19,500 వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా మున్సిపల్ డ్రైవర్లకు వేతనాలు పెంచాలని గతంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయడంతో గత ప్రభుత్వం జీవో 60, జీవో 14 తీసుకు వచ్చిందన్నారు. ఈ జీవోను అన్ని మున్సిపాల్టీలో అమలు చేస్తున్నా.. నారాయణఖేడ్ మున్సిపాల్టీలో మాత్రం అమలు చేయడం లేదన్నారు. ఈ జీ.ఓలను వెంటనే అమలు చేసి రూ.19,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు రిటర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ తర్వాత సగం జీతం వచ్చే విధంగా చూడాలన్నారు. మరణిస్తే మట్టి ఖర్చులు ప్రమాద బీమా లాంటివి అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ అయిన తర్వాత వారి కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ లో పనిచేసే వర్కర్స్‌కి డ్రైవర్‌కి ప్రతీ సంవత్సరం సబ్బులు, నూనెలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాగయ్య, సాయిలు, రవి, సాయిలు, విఠల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

డప్పూర్‌లో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని డప్పూర్ గ్రామ శివారులో హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు జాతర ప్రారంభమైంది. డప్పూర్ గ్రామం నుంచి పీర్లగట్టు దర్గా వరకు గ్రామస్తుల భక్తులు కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో గంధం సమర్పించి దర్శించు కున్నారు. 16న డప్పూర్ నుంచి దర్గా వరకు సర్కారీ సందల్, 17న డప్పూర్, రత్నాపూర్, సుల్తాన్‌పూర్, మల్గి, వడ్డీ, అత్నూర్, న్యాల్‌కల్, చినిగేపల్లి, పలు గ్రామాల భక్తులు ప్రజలు తరలివచ్చి ఖురేషి వారి గంధం ఊరేగింపు దర్గాకు సమర్పించనున్నారు. 18న కుస్తీ పోటీలతో జాతర ముగియనున్నది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రవికుమార్, గ్రామస్తులు, నిర్వాహకులు జమీరోద్దీన్, హైమద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com
3

ఓటరు తుది ముసాయిదా జాబితా విడుదల

- ఎంపీడీవో కె.శేషాద్రి



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ 2025 ఎన్నికల ఓటర్ తుది ముసాయిదా జాబితాను ఎంపీడీవో కె.శేషాద్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పురుషులు 7,288, మహిళలు 7,591 మొత్తం 14,879 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మండలంలో జెడ్పీటీసీ, 5 ఎంపీటీసీ స్థానాలున్నాయన్నారు. మండలంలో 3 పోలింగ్ కేంద్రాలలో 400 ఓటర్లు, 5 పోలింగ్ కేంద్రాలలో 500, 20 పోలింగ్ కేంద్రాలలో 500 నుంచి 700 మంది ఓటర్లు ఉండగా మొత్తం మండలంలో 28 పోలింగ్ స్టేషన్ ఉన్నట్లు ఎంపీడీవో కె.శేషాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుభాషిని, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి

- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్



నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలోని మక్కరాజ్ పేట్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న సీఆర్పీలు రమేష్ శ్రీనివాసులు విధుల్లో భాగంగా మండలం కేంద్రానికి వెళుతున్న సందర్భంలో ఆటో ఢీకొని మృతి చెందడం పట్ల ప్రగాఢ సానుభూతి ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ సీఆర్పీలుగా పనిచేస్తూ ప్రభుత్వానికి ఎన్నో సేవలు చేస్తారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అదేవిధంగా వాళ్ళ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు చల్లా లక్ష్మణ్ పరమేశ్వర్ రెడ్డి, నాగరాజు, రామకృష్ణ, గజ కట్ల నాగరాజు, యాదగిరి, సిద్ధిరాములు, అమరేశ్వరి విజయలత, బక్కప్ప, పులి రమేష్, బాల గౌడ్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమట్టెలను అందించిన పబ్బ మహేష్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

అడిగిన వారికి కాదనకుండా సహకారం అందించే మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శనివారం మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన పెద్దగొల్ల శివులు, భాగ్యమ్మ దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి బహుకరించారు. ఈ పుస్తెమెట్టెలను మాజీ సర్పంచ్ అనితరాజశేఖర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కమ్మరి వెంకటేష్, గొల్ల భూమయ్య, డీలర్ శేఖర్ గౌడ్ వధువు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామానికి స్వంతంగా సహాయం అందిస్తూనే, ఎంతో మంది పేదింటి ఆడపిల్లల పెండ్లిలకు తనవంతు సహకారం అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ మహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు కాళ్లకంటి యాదగిరి, తూప్రాన్ రాజు, దొడ్లే రాము, ఎర్ర శ్రీనివాస్, చింతకాడి బీక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవా కారును ఢీ కొన్న లారీ, తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన శంఖా పూర్ కమాన్ వద్ద జాతీయ రహదారి 44 పై ఇన్నోవా కారును లారీ ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా అల్వాల్‌కు చెందిన డబీల్పురం నిహాల్ ఐదుగురితో పాటు తన కారులో కాశీ విశ్వనాథ్ ఆలయానికి సందర్శన కోసం ఈ నెల 13న వెళ్లారు. తిరుగు ప్రయాణంలో 14వ తేదీన రాత్రి 7:30 ప్రాంతంలో మండల పరిధిలోని శంఖా పూర్ కమాన్ వద్ద చేరుకోగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న లారీ డ్రైవర్ లారీని అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కారును వెనుక వైపు నుంచి బలంగా ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకుంటూ వెళ్ళగా కారు చాలా మట్టుకు దెబ్బ తిన్నది. అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి ఎలాంటి గాయాలు కాలేవు. నిహాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

మల్కాపూర్‌లో శ్రీ దుర్గా మల్లేశ్వర విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-తూప్రాన్

మండలం మల్కాపూర్‌లో నూతనంగా అమిరిశెట్టి సతీష్ కుమార్, వీణలు నిర్మించిన శివ పంచాయతనం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు శనివారం ఉదయం 8 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గురువంధనం, వేధస్వస్తి, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాషణ, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, వాస్తు పూజ, నవగ్రహ సహిత సర్వతిభద్ర మండపారాధన, ప్రధాన కలశ స్థాపన, సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర జపములు, జలాదివాసం, ప్రదోష కాల పూజలు, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమం అమీరిశెట్టి సతీష్ కుమార్, వీణ పుణ్య దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ ప్రజలు పుర ప్రముఖులు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో సంత్ సేవాలాల్ జయంతి

నవతెలంగాణ-టేక్మాల్

బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సిద్దిరాములు పాల్గొన్నారు. ఆ మహనీయుడికి పుష్పాంజలి ఘటించారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి సిద్దిరాములు స్మరించుకున్నారు.

వరి కాండం తులసి పురుగు ఉధృతిని గమనించాలి


- మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్



నవతెలంగాణ-చేగుంట

యాసంగి వరి పంటలో వరికాండం తొలిచిపురుగు ఉధృతిని రైతులు ముందుగానే గమనించలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పెద్ద శివునూర్ గ్రామంలో శనివారం వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ సందర్శించరు. పంటను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించమని ఈ పురుగు నివారణకు పిలకదశలో ఉన్న వరిపైరులో ఈ యాసంగిలో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు 20-25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలి, అలాగే మొగిపురుగు నివారణకు సిఫారసు చేయబడని ఇతర 10జి లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని తెలిపారు. పురుగు ఉధృతి అధికంగా ఉంటే బాగా నష్టపరుస్తుంది. గనుక వరిపంట చిరుపొట్ట దశలో రెక్కల పురగుల ఉధృతి గమనించినట్లైతే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్పి 2 గ్రా. (400గ్రా./ఎకరాకు) లేదా ఎకరాకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. (60మి.లీ./ఎకరాకు) లేదా ఐసోసైక్లోసీరమ్ 0.6 మి.లీ. (120మి.లీ./ఎకరాకు) ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శోభారాణి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్‌లో సేవాలాల్ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పంబాల్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించిన, సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్‌లు హాజరై మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ అందరికీ మార్గదర్శకమని, జీవన విధానాన్ని, సమాజంలో మానవత్వాన్ని నేర్పిన వ్యక్తి అని కొనియాడారు. సేవాలాల్ మారాజు కూడా అందరికీ ఆదర్శ ప్రాయుడేనాని, అన్ని వర్గాల వారు ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజన సమాజం నిర్మించాలని ఆకాంక్షించారు. అదే విధంగా అంబేద్కర్ అడుగుజాడలో, పూలే ఆశయ సాధనలో అంబేద్కర్ సంఘం యువకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ పోతురాజు పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, జిల్లా కార్యదర్శిలు జోగ్యాల్ల రాజు, అనిల్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ బి పురుషోత్తం ధనరాజ్, ఆకాష్, బి రమేష్,ప్రమోద్, మన్నె సాగర్, నందకిషోర్, గోపాల్, యోహాన్,ప్రవీణ్, వేణు,కాడి రాజు, మొగులయ్య,కుమార్,ఉదయ్, హనుమంతు, జెల్ల సురేష్, సదానందం లాల్ శివ కుమార్‌లు పాల్గొన్నారు

సీఎస్‌సీ, పీఎస్‌సీ సేవలు భేష్

- ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బంది
- సమయ పాలన, ఉత్తమ సేవలలో గతం కంటే మెరుగు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రోగుల గదులు, మందు ల నిల్వ ఉండే గదులను పరిశీలించారు. రోగులతో సేవల గురించి ఆరా తీశారు. సేవలు బాగున్నాయా, ఏం సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని గతంలో ఒకసారి తనిఖీ చేసినపుడు సేవలు సరిగా ఉండేవి కావని గుర్తు చేశారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో పర్యవేక్షిస్తున్నామన్నారు. సిబ్బంది హాజరు బాగుందన్నారు. స్వంత నూతన భవనానిన్ని మార్చి చివరి వరకు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నూతన భవనం త్వరలో ప్రారంభిం చుకుందామన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు శ్రీకాంత్, పర్వాజ్, సీఎస్‌సీ, డాక్టర్ మహిమ, సీహెచ్ఓ ఎలిజ బెత్ రాణి, నాగరాణి అధి కారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- రహదారులపై బ్లాక్ స్పాట్‌లను గుర్తించాలి
- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, రహదారులపై బ్లాక్ స్పాట్‌లను గుర్తించాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. ఆర్అండ్‌బీ అధికారులు నేషనల్ హైవేస్ అధికారులు జిల్లా అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోఉన్న జాతీయ రహదారలైన ఎన్ హెచ్ 44, 765 డిల పైన ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. చౌరస్తాలోకి వాహనాల సమీపించునప్పుడు వాటి స్పీడ్ నియంత్రణకు స్పీడు బ్రేకర్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ప్రదేశాలలో రోడ్డును దాటుటకు ఫూట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సూచించారు. యుటర్న్ తీసుకొనే ప్రదేశాలలో పవర్ బ్లింకర్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఏఎన్పిఆర్, కెమెరాలను సీసీ కెమెరాలను జంక్షన్ల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ పాసింగ్ అవుట్ బ్రిడ్జిల వద్ద సీసీ కెమెరాలు లైట్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదకరమైన ప్రదేశాలలో సైన్ బోర్డ్స్ లను రేడియం స్టికర్స్ ఏర్పాటు చేసి వాటికి చెట్లు కొమ్మలు అడ్డు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, ఇన్స్పెక్టర్‌లు రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, మధుసూదన్ గౌడ్, ఆర్అండ్‌బీ, ఆర్టిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదు

- పార్టీ మారనందుకే ఛైర్మన్‌పై అవినీతి ఆరోపణలు
- అధికారులపై రాజకీయ ఒత్తిడి
- దీంతో పొంతన లేని విధంగా రికవరీ ఉత్తర్వులు



నవతెలంగాణ-టేక్మాల్

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నట్లుగా సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని, తనపై చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నవేనని టేక్మాల్ పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. సొసైటీలో రూ.23,34,933 అవినీతి జరిగిందని, అట్టి డబ్బును రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారని, అవినీతికి పాల్పడిన ఛైర్మన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరప్ప, పార్టీ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నట్లు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ.11,46,325 అవినీతి జరిగినట్లుగా చెప్పిందంట్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. సొసైటీకి సంబంధించిన పాత గోదాం రిపేరు, ప్రహరిగోడ నిర్మాణం, సీసీ, నీటి సౌకర్యం కోసం వేసిన బోరు ఖర్చులను కొత్తగా నిర్మించిన భవనానికి సంబంధించిన బిల్లుల్లో విచారణ అధికారులు చూపడం వల్లనే ఈ తేడా ఉందన్నారు. 2019లో పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం తీర్మానం చేయడం జరిగిందని, 2020లో బంకు ప్రారంభించినట్లు చెప్పారు. పెట్రోల్ బంకు నిర్మాణం కోసం అయిన ఖర్చును ఎంబి ప్రకారమే బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. రూ.5,14,167 అక్రమాలు జరిగాయని చెప్పడం సరికాదన్నారు. రుణాలు ఇచ్చినప్పుడు రైతుల నుంచి షేర్ అమౌంట్ తీసుకునేది బ్యాంకు. దీనికి ఛైర్మన్‌కు ఏమీ సంబంధం లేదు. రైతుల నుంచి 10శాతం కంటే ఎక్కువగా రూ.6.32లక్షల వ్యయంతో భవనం కట్టారని చెప్పారు. జిల్లాలో అంతట రూ.5 లక్షలు ఐతే టేక్మాల్‌లో మాత్రం రూ.6.32లక్షలు తీసుకున్నవాళ్ల అవినీతి గురించి మాట్లాడటమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించినట్లుగా విచారణలో ఉందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప అన్నారు. పొంతన లేదని విధంగా ఉన్న రికవరీ ఉత్తర్వులే ఇందుకు నిదర్శనమన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి అవినీతి ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.

ఆలయ నిర్మాణానికి ఐదు ట్రిప్పుల ఇటుక విరాళం

- ప్రముఖ వ్యాపారి పైడి శ్రీధర్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా ఐదు ట్రిప్పుల ఇటుకను విరాళంగా అందజేయనున్నట్లు శ్రీధర్ గుప్తా గిరిజనులకు హామీ ఇచ్చారు.శనివారం నర్సాపూర్ పట్టణంలోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఈ విరాళాన్ని ప్రకటించారు

నిజాంపేట డిప్యూటీ తహసీల్దార్‌గా రమ్యశ్రీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల డిప్యూటీ తహసీల్దార్‌గా రమ్యశ్రీ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేశారు. ప్రమోషన్‌పై డిప్యూటీ తహసీల్దారుగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేకంగా భూ సమస్యలపై కృషి చేస్తానన్నారు.

నీటి ఎద్దడిని తీర్చిన సంపత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

పట్టణ కేంద్రంలోని 3,4,5,6వ వార్డులకు సంయుక్తంగా గత 20 సం.. క్రితం ప్రజలు స్వంత డబ్బులతో బోరు ఏర్పాటు చేసుకున్నారు. ఒక్క బోరు మోటారుతోనే 4 వార్డులలో ఐదు మినీ ట్యాంకులను ఏర్పాటు చేసుకుని నీటి ఎద్దడిని తీర్చుకున్నారు. ఆనాటి నుంచి ఎలాంటి మరమ్మత్తుల వచ్చినా వార్డు ప్రజలు తలా ఇంత వేసుకునే వారు. కొద్ది రోజుల క్రితం బోరు మోటారు మొత్తం కాలిపోవడం, మిషన్ భగీరథ నీరు కూడా సరిగా రాకపోవడం వల్ల వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదురు కుంటున్నారు. ఖర్చు ఎక్కువ అవుతుండడం వల్ల సతమతమవుతూ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బక్కన్నగారి సంపత్ రెడ్డి, యెన్నం రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా ప్రజల నీటి సమస్య దృష్ట్యా సమస్యను పరిష్కరించాలని స్వంత డబ్బులతో సబ్మర్సిబుల్ బోరు మోటారు అందించారు. కొద్ది రోజులుగా తమ సమస్యను ఎవరూ పట్టించుకోలేదని, విషయం తెలుసుకున్న వెంటనే సమస్యను తీర్చిన సంపత్ రెడ్డి, రాజేందర్ రెడ్డిలకు ఈ సందర్భంగా వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చడానికి తమకు తోచిన విధంగా సహకారం అందించామని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామని సంపత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి అన్నారు.

ఆసుపత్రి ఖర్చులకు ఆర్థికసాయం

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని మల్లుపల్లి తండాకు చెందిన కేతావత్ దేవి గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరగా ఆమె ఆరోగ్యం నయం కావడానికి సర్జరీ అవసరమని వైద్యులు సూచించారు. దీంతో భయపడి ఆమె కోమాలోకి వెళ్లిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా దేవి ఆసుపత్రి ఖర్చులకు అందించిన రూ.5 వేల ఆర్థిక సహాయన్ని మాజీ సర్పంచ్ గ్యాదరి భాగ్యమ్మ, గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దేవనూరి స్వామి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ బాధిత కుటుంబానికి మరింత సహకారం అందిస్తానన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఆయనకు గ్రామస్తుల తరుపున మాజీ సర్పంచ్ భాగ్యమ్మ మాజీ ఉపసర్పంచ్ దేవనూరి స్వామిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, మహేష్, సిద్ధిరాములు, శంకర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ 286వ జయంతి వేడుకలు









నవతెలంగాణ-నర్సాపూర్

గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో గిరిజనులు నడవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రోడ్డులోని సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని గిరిజనులందరూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంత్ శ్రీ సేవాలాల్ చిత్రపటాన్ని వాహనంపై అలంకరించి నర్సాపూర్ చౌరస్తా నుంచి సంత్ శ్రీ సేవాలాల్ ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని గిరిజనులు అందరు కలిసి జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ గిరిజనుల అభివృద్ధికి వారి చైతన్యాన్నికి ఎంతో కృషి చేశారన్నారు. గిరిజనుల అభివృద్ధికి కాక సమాజ హితం కోసం ఆయన అహింస మార్గంలో నడిచాడన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్‌లు వేరువేరుగా హాజరై సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాబ్యా నాయక్, మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జెడ్పీ కోఆప్షన్న కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు సత్యం గౌడ్. శ్రీశైలం యాదవ్, బంజారా నాయకులు సామాన్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయంలో గాలి అనిల్‌కుమార్ పూజలు

గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శనివారం నర్సాపూర్ పట్టణంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో ఉన్న సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ రావు, లింగం గిరిజనులు ఉన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

ధర్మాన్ని రక్షిస్తూ అందరూ ఆధ్యాత్మికత వైపు నడవాలని ఆకాంక్షిస్తూ సమాజసేవకు అంకితమైన ఒక గొప్ప మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గిరిజన సంఘం నాయకులు దేవమ్మగూడ రవి నాయక్, వైస్ రాజేందర్ నాయక్, హార్యానాయక్, గేమ్ సింగ్ నాయక్, రాంచందర్ నాయక్, రంగీల ఆంజనేయులు, సూర్యం చౌహాన్, కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సంఘం నాయకుల సహకారంతో శివ్వంపేటలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి వేడుకలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గోవింద్ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, లాయక్, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, మాజీ జెడ్పీటీసీలు కమలపూల్ సింగ్, ఉమాలక్ష్మీకాంతారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్ వారాల గణేష్, షేక్ అలీ హాజరై సేవాలాల్ మహారాజ్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకే కాకుండా సమాజానికే ఒక ఆరాధ్య దైవంగా, ఒక గొప్ప మానవతవాదిగా సమాజ మార్పు కోసం బోదించిన బోధనలు నేటికీ మనం ఆచారిస్తున్నామంటే సేవాలాల్ మహారాజ్ ఎంతటి గొప్పవాడో మనకు అర్థమవుతుందని ఆమె గుర్తు చేశారు. జయంతి వేడుకలు రోడ్డుపైన జరుపుకోవడం బాధగా ఉందని ఒకటి, రెండు నెలలలో శివ్వంపేటలో ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిసౌమ్య, కొడకంచి రవీందర్ గౌడ్, నాగేశ్వరరావు, రాజశేఖర్ గౌడ్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో సేవాలాల్ జయంతిని బంజారా నాయకులు నిర్వహించారు. జప్తీర్ తాండ, నగరం తండా, కాసిం పూర్ తాండ, షౌకత్ పల్లి తండా, కే వెంకటాపూర్ తండా, బచ్చు రాజు పల్లి తండా, నుండి బంజారాలు వచ్చి నృత్యాలు చేస్తూ జయంతిని జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

బంజారాల ఆరాధ్య దైవం ఆధ్యాత్మికవేత్త సంఘ సంస్కర్త ఆధ్యాత్మిక గురువు శ్రీ సంతు సేవాలాల్ 286వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మండల పరిధి శంషారెడ్డి పల్లి, తండా చర్లపల్లి, తాండ చుట్టుపక్కల తండా గిరిజనులు పెద్ద ఎత్తున భాజా భజంత్రాల మధ్య వినూత్న రీతిలో నాట్యం చేస్తూ సేవాలాల్ జిందాబాద్ అంటూ నినాదాలతో కోరెత్తించారు. మండల కేంద్రానికి చెందిన నాయకులు మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, షా కారం శ్రీనివాస్ గౌడ్, సినీంగి కిష్టయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొని గిరిజనులతో నాట్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఎందరో మహానుభావులు పుట్టిన పుణ్యభూమి అందులో గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంతు సేవాలాల్ జన్మించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సమాజ శ్రేయస్సుకోసం చూపించిన మార్గం ఆదర్శం ఆ మహనీయునికి ఘన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మహిళలు పెద్ద ఎత్తున చిన్నలు పెద్దల పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండలంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు బిక్యా నాయక్, చత్రియా నాయక్, బాషా నాయక్, నితిన్ నాయక్ ఆధ్వర్యంలో మంగ్యా మహారాజ్, చందర్ మహారాజ్ ల పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద తాండా నుంచి మండల కేంద్రానికి సాంప్రదాయిక పద్ధతులలో కార్యక్రమాలు చేస్తూ భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో భోగ్ భండార్ నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి సంత్ సేవా లాల్, జగదాంబ మాత ల జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పెద్ద తాండాకు ర్యాలీగా, సాంప్రదాయిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ తిరిగి బయలుదేరారు. ఈ సందర్భంగా



పెద్ద తాండాకు చెందిన బిక్యా నాయక్, చత్రియా నాయక్, బాషా నాయక్, నితిన్ నాయక్‌లు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ అని, హిందూ ధర్మ గొప్పతనము బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు అని కొనియాడారు. యావత్ భారత దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త అని ప్రశంసించారు. అలాంటి మహోన్నత ఆత్మ 286 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం తమకు సంతోషాన్ని కలిగించిందని వెల్లడించారు. ఉత్సవాలలో పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, టీజేఎస్ జిల్లా నాయకుడు కొండాపురం బాల రాజ్ గౌడ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, మండల నాయకుడు రాజేష్, మండల మైనారిటీ అధ్యక్షుడు రేఫీక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, తదితర నాయకులకు, అధికారులకు, భారీ ఎత్తున పాల్గొన్న మండల ప్రజలకు బంజారా సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ్లు నాయక్, వస్రామ్ నాయక్, శంకర్ నాయక్, శివునూరు కిషన్, రాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

నిర్లక్ష్యంగా ఓపెన్ జిమ్‌ల నిర్వహణ





నవతెలంగాణ-దుబ్బాక

బహిరంగ వ్యాయామశాలలు (ఓపెన్ జిమ్) నిర్లక్ష్యంలో కూరుకుపోతున్నాయి. నెలల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో వ్యాయామం చేసేందుకు వీలు లేకుండా ఉన్నాయి. దుబ్బాక పట్టణ ప్రజలకు వ్యాయామం చేసుకునేందుకు పట్టణంలోని రామసముద్రం, పెద్ద చెరువు కట్టలపై రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసింది. ప్రజల నివాస సముదాయాలకు దూరంగా ఉన్నప్పటికీ ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్స్, ఉద్యోగులు, మహిళలు ఎక్కువ సంఖ్యలో ఈ ఓపెన్ జిమ్‌లకు వచ్చి వ్యాయామం చేస్తారు. గత కొన్ని నెలలుగా ఈ ఓపెన్ జిమ్‌లలోని పరికరాలు తుప్పు పట్టి చెడిపోయాయి. వ్యాయామం చేసుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ జిమ్‌ల చుట్టూ గడ్డిజాతి, ముళ్ల పొదలు పెరిగి అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తుంది. మున్సిపల్ సిబ్బంది రోజువారి పర్యవేక్షణ కరువైంది. పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా, మరమ్మత్తులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిమ్ పరికరాలను వెంటనే మరమ్మతులు చేయాలని వాకర్స్, పట్టణవాసులు కోరుతున్నారు.

పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

- మార్చి 5న ఇంటర్ పరీక్షల ప్రారంభం
- డీఐఈఓ రవీందర్ రెడ్డి
- కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల తీరు పరిశీలన



నవతెలంగాణ-బెజ్జంకి

మార్చి 5న ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డీఐఈఓ రవీందర్ రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల తీరును, విద్యార్థుల ప్రాక్టికల్ రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో నిర్వహిస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రధానాచార్యులు దేవస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తుది జాబితా



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు జరిగే పోలింగ్ కేంద్రాల తుది జాబితాలను పబ్లికేషన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేయడం జరిగిందని సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు తెలిపారు. ఒక జడ్పీటీసీ, 11 ఎంపీటీసీ స్థానాల తుది జాబితా విడుదల చేశామని చెప్పారు.

షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాబుద్దిన్



నవతెలంగాణ-సిద్దిపేట

కామారెడ్డిలో మాజీ మంత్రి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు ఎండీ షబ్బీర్ అలీని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎండీ షాబుద్దీన్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు బింగి యాదగిరి, మొయిస్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యమందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి అనుబంధ గ్రామం ఎల్లంపల్లికి చెందిన అంతటి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తమవంతు సాయంగా నిత్యావసర సరుకులు, క్వింటాళ్ బియ్యమందజేశారు. గౌరవాధ్యక్షుడు గుబిరే శ్రీనివాస్, అధ్యక్షుడు ఎలిగే సతీశ్, కార్యదర్శి కౌడగాని తిరుపతి, ఉపాధ్యక్షుడు మాశం సంపత్, సభ్యులు గుబిరే అనిల్, హరి ప్రకాశ్, సంగెం మహేందర్, రాకేశ్, దార్ల ఎల్లయ్య, దొంతరవేణి మహేష్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తో తన కొడుక్కి అక్షరాభ్యాసం చేయించుకున్న నవీన్



నవతెలంగాణ-ములుగు

నాలుగు ఏండ్లుగా కేసీఆర్‌తో తన కొడుకి అక్షరభ్యాసం చేయించుకోవాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి ఎదురుచూస్తున్నాడని విషయం తెలుసుకున్న కేసీఆర్ ఎర్రవల్లిలోని పామ్ హౌస్‌కి పిలుపిచ్చుకొని ఆ అబ్బాయికి అక్షరాలు దిద్దిచ్చిన కేసీఆర్ అందరికీ ఆదర్శంగా ఉండలని రోహన్ తేజ్‌ని ఆశీర్వదించారు.కొమ్ము నవీన్ కుమార్ మాట్లాడుతూ.. నా అభిమాన నాయకుడే నా గురువు నా దైవం అలాంటి నాయకుడితో అక్షరాభ్యాసం చేయించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

ఆయుష్య హోమం కోసం ఏర్పాట్లు



నవతెలంగాణ-మర్కుక్

మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రామస్తులంతా కలిసి ఎర్రవల్లి గ్రామపోచమ్మ ఆలయం వద్ద ఆయుష్య హోమం, సుదర్శన యాగం కోసం శనివారం ఏర్పాట్లను చేశారు. ఊరంతా పండగగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదానం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, మాజీ ఎంపీటీసి తుమ్మ ధనలక్ష్మి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, చెన్ రాజ్ కృష్ణ,వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిని పోచమ్మ (72) ఇటీవల మృతి చెందింది. శనివారం మాజీ మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, ఆంజనేయులు, బోయిని లక్ష్మణ్, బాలస్వామి, స్వామి, నీల పోచయ్య, రాజు, తదితరులున్నారు.

ప్రతి గ్రామాన్ని వనంగా మార్చిన కేసీఆర్



- ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ తన నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని వనంగా మార్చినట్టు ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈనెల 17న కేసీఆర్ 71వ జన్మదిన సందర్భంగా మూడు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో మున్సిపల్ పార్కులు, ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు నిర్మించిన ఘనత కేసీఆర్ మాత్రమే ఉందని అన్నారు. వనం పెరగడం వల్ల వర్షాలు పుష్కలంగా కురిసి రైతులకు వరంగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదమధు శ్రీనివాస్, నాయకులు మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, దేవీ రవీందర్, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కొండపాక

కొండపాక పంపింగ్ స్టేషన్ నుంచి నీటి సరఫరా అయ్యే ప్రాంతాలకు సోమ మంగళవారాల్లో నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ గజ్వేల్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. శ్రీనివాస్ తెలిపారు. కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద ప్రధాన పైపులైనుకు మరమ్మత్తుల కారణంగా 17న సాయంత్రం 6 గంటలకు మొదలుకొని 18న ఉదయం వరకు నీటి సరఫరాల అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. గజ్వేల్ దుబ్బాక నియోజకవర్గంలో గ్రామాలకు నీటి సరఫరా అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

2008 డీఎస్సీ అభ్యర్థులకు అపాయింట్మెంట్స్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీఎస్సీ 2008 అభ్యర్థులకు కాంట్రాక్టు ప్రాతిపదికన 50 మంది అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి, అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. శనివారం 2008లో డీఎస్సీ అర్హత సాధించిన వారికి అపాయింట్మెంట్ అందడంతో సంతోషం వ్యక్తం చేశారు.

వ్యక్తిగత హక్కును ఎలా హరిస్తారు...?

- ఇది ఐసీడీఎస్ లక్ష్యాలకు విరుద్ధం
- సూపర్ వైజర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి- జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

ఐసీడీఎస్ దుబ్బాక సెక్టర్ పరిధి తొగుట మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్-3లో హెల్పర్‌గా పనిచేస్తున్న లక్ష్మి మొబైల్ ఫోన్‌ను సూపర్ వైజర్ అమ్ముల్ బలవంతంగా లాక్కోవడమే కాకుండా అందులోంచి డేటాను డిలీట్ చేయడం.. మెమోను జారీ చేయడం వంటి హేయమైన చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ అన్నారు. సూపర్ వైజర్ అమ్ముల్ ప్రవర్తన ఐసీడీఎస్ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత హక్కును ఎలా హరిస్తారని ప్రశ్నించారు. సూపర్ వైజర్ అమ్ముల్‌పై శాఖా పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం దుబ్బాకలోని ఐసీడీఎస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సూపర్ వైజర్ అమ్ముల్ తొగుట మండలంలోని అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను వేధింపులకు గురి చేస్తుందని, గతంలో ఆమె భర్తతోనూ అంగన్వాడీ టీచర్లపై బెదిరింపులు, వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. ప్రతినెలా సెంటర్‌కు కావాల్సిన కూరగాయలు, సబ్బులు, చీపుర్లు వంటి వస్తువులను సొంత ఖర్చులతో కొనుగోలు చేయాలని హెల్పర్ లక్ష్మిని బెదిరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. సూపర్ వైజర్ అమ్ముల్ వ్యక్తిగతంగా కక్ష సాధింపులు చేస్తుందని.. ఇది పూర్తిగా ఐసీడీఎస్ సేవలకు వ్యతిరేకమని నొక్కి చెప్పారు.వెంటనే హెల్పర్ లక్ష్మికి అందించిన మెమోను వెనక్కు తీసుకొని సూపర్ వైజర్ అమ్ముల్ పై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఎండీ.సాజిద్ ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను అరెస్టు చేయడం సరికాదు



నవతెలంగాణ-తొగుట

సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని తొగుట మండల శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సభ్యులు ఆరోపించారు. శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల వనరుల కేంద్రం వద్ద మధ్యాహన భోజనం విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చేగుంటలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఇద్దరు సీఆర్పీలు విధి నిర్వహణలో భాగంగా పనిపై వెళ్తుండగా ప్రమాదం జరిగి శుక్రవారం మృతి చెందారు. ఇందుకు నిరసనగా వారి దగ్గరికి వెళ్లిన సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసులు అక్రమంగా వారిని అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అరెస్టుకు ఖండిస్తూ మండల వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు .

నిషేధ ప్లాస్టిక్‌ను వాడితే కఠిన చర్యలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించబడిందని మున్సిపల్ కమిషనర్‌గోల్కొండ నరసయ్య అన్నారు. శనివారం నిర్వహించిన వ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్ల ద్వారా వస్తువులను పంపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వాటిని వాడిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా వ్యాపారులు నిల్వ ఉంటే వెంటనే వాటిని పక్కకు పెట్టాలని చెప్పారు. ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అని చెప్పారు. అంతేకాకుండా జూట్ బ్యాగులను లేదా నాన్ ఓవెన్ బ్యాగులను వాడుకోవాలని సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు ప్రభుత్వం'

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. శనివారం నాగరాజు పల్లిలో చెరువు అలుగు పారుతున్న సందర్భంగా పసుపు కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి గంగమ్మకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా భీడుభూములను సాగు నీళ్ల ద్వారా సస్యషామలం చేయడానికే నాడు అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడ్ మానేరు ద్వారా అంతగిరి, రంగనాయకసాగర్ నుండి సిద్దిపేట నియోజకవర్గం లోని చెర్వులన్ని గత రెండు దఫాలుగా సాగునీరు ఇచ్చిన సంగతిని మరోసారి గుర్తు చేశారు. కొంతమంది రైతుల పొలాలు మునిగి నష్టం జరుగుతుంది అయినా వారిని బ్రతిమిలాడి మండలం లోని అన్ని చెరువులు నింపడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర లింగం,బండి ప్రసాద్, చేర్యాల రాజు, మహిపాల్ రెడ్డి, ఇప్పల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు అండగా ఉండే వ్యక్తి జగ్గు మల్లారెడ్డి

- బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డికి మద్దతుగా తెలుపుతున్నట్లు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి తెలిపారు. కొంత మంది పదవులను అడ్డుపెట్టుకొని వ్యాపారాలు చేస్తున్నారని, కానీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లా రెడ్డి మా టీచర్‌లకు అండగా నిలబడే వ్యక్తి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 30 ఏండ్లుగా విద్యారంగంలో ఉంటూ, పేద విద్యార్థులకు అండగా ఉన్న వ్యక్తి మల్లారెడ్డి అని అన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో నిరుపేదలకు తక్కువ ఫీజులకే విద్యను అందించారని, అన్నారు. డబ్బున్నవారికి కాకుండా, మన సమస్యలకై పోరాడే వ్యక్తులకు ఓటు వేసి గెలిపించుకుందామని ఉపాధ్యాయులను కోరారు. అభ్యర్థి మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే శాసనమండలిలో ప్రయివేటు ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ సంఘం ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సికిందర్, సంపత్, సత్యం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి



- సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ
- సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

నవతెలంగాణ-గజ్వేల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ కార్యకర్తలు ప్రతి గ్రామాల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ రాష్ట్ర నాయకులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ.. నాడు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ కోసం నిరంతరం సీపీఐ పోరాటం చేసిందన్నారు. నాటి నుంచి నేటి వరకు పాలకులు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల కార్యదర్శి నరసింహ రెడ్డి,నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ,స్వర్గం రాజేశం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బేల్దే బిక్షపతి, నాయకులు పోషన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక యుగమా..? అటవిక యగమా..?

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్





నవతెలంగాణ- గజ్వేల్

దళితులు బుల్లెట్ బండి ఎక్కడాన్ని జీర్ణించుకోలేక చేతులు నరకడం చూస్తూంటే ఈ దేశం ఆధునిక యుగము వైపు అడుగలు వెస్తుందా..?అటవికం వైపు మళ్ళుతుందా..? అనే అనుమానం వస్తుందని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి చేతులు నరికిన దుండగుల ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శనివారం డీబీఎఫ్ అధ్వర్యంలో గజ్వేల్‌లోని అంబేద్కర్ సర్కిల్‌లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో అటవిక చర్యల కు పాల్పడటం సిగ్గు చెటన్నారు.దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘట నపై దళిత బహుజన ఫ్రంట్ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,డిబిఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు చంద్రం,దళిత నాయకులు అరికుల్,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి చేతులు నరికిన దుండగులను కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్, పీడీఎస్‌యూ, పీవైఎల్ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం అంబేద్కర్ సర్కిల్‌లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి శ్రీకాంత్ లు మాట్లాడుతూ..ఆధునిక యుగం లో అటవిక చర్యలకు పాల్పడటం సిగ్గు చెటన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై దళిత బహుజన ఫ్రంట్ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు అనిల్, డిబిఎఫ్ జిల్లా నాయకులు బెజ్జంకి తిరుపతి, డప్పు దశరథులు, సంపత్ కుమార్, స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారు


- బీజేపీ ఎంపీ, ఓబీసీ మోర్చ జాతీయాధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం రేవంత్ రెడ్డి పాలన మీద రాష్ట్రంలో ప్రజలు, పదవి విరమణ చేసిన ఉద్యోగులు చాలా నిరాశగా ఉన్నారని బీజేపీ ఎంపీ, ఓబీసీ మోర్చ జాతీయాధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. శనివారం సిద్దిపేటలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంను అప్పుల ఊబిలో నెట్టిసి గత ప్రభుత్వం పోతే, ఇప్పుడు ఈ ప్రభుత్వం నీచ స్థితికి చేరుస్తుందని మండిపడ్డారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని రేవంత్ పొలిటికల్ క్యాలెండర్ వేశాడు తప్ప ఉద్యోగాలు నింపడం లేదన్నారు. తెలంగాణలో అవినీతి పెరిగిపోయిందన్నారు. 317 జీఓ తెచ్చి ఉద్యోగుల, భార్యాభర్తల ఉసురు పోసుకుంటున్నారని, ప్రభుత్వంకు కళ్లెం వేయాలని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బ్రేక్ వేయక పోతే 4 ఏండ్లు దారుణంగా ఉంటుందన్నారు. బీజేపీ అభ్యర్థులు ఎమ్మెల్సీలు గా గెలిపిస్తే ప్రజల తరపున ప్రభుత్వం ను ప్రశ్నించే గొంతుకగా ఉంటారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు ఐనా పార్టీ అని అన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్లకు తీసుకురావడం, మత ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించడం సరికాదని, బీజేపీ వ్యతిరేకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్, పాల్గొన్నారు.

గిరిజన ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్











నవతెలంగాణ-అక్కన్నపేట

గిరిజనుల ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్ అన్నారు. శనివారం అక్కన్నపేట మండలం సేవాలాల్ మహారాజ్ తండాలో గోరుసేన ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధరావత్ తిరుపతి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరుసేన జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, కోఆర్డినేటర్ రాజు నాయక్ పవర్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ గిరిజనుల కోసం ఎంతో పోరాటం చేశారని అన్నారు. దేశంలోని గిరిజనులు అంతా ఏకతాటిపైకి వచ్చి హక్కులను సాధించుకోవాలని, రాజకీయంగా ఎదగాలని కోరిన ఏకైక నాయకుడు సద్గురు సేవాలాల్ మహారాజ్ అంటూ గుర్తు చేసుకున్నారు. దీన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోరుసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్, హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, జిల్లా కోశాధికారి తిరుపతి నాయక్, తదితరులు, పాల్గొన్నారు..

నవతెలంగాణ-దుబ్బాక

ప్రేరణ, సంకల్పం, సంఘర్షణ, వ్యక్తిత్వం, పరివర్తన ఉంటే జీవితం సక్రమంగా ఉంటుందని, కష్టపడేతత్వం, ఓర్పు కలిగిన బంజారాలు చెమట చుక్కల్ని నమ్ముకున్నారని, విద్య వైపు అడుగేసి ఉన్నత స్థాయికి ఎదగాలని సీఐ పీ.శ్రీనివాస్ ఆకాంక్షించారు. బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా 'బంజారా గోర్ సమాజ్' ఆధ్వర్యంలో శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు సీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం సబ్ రిజిస్టర్ ఆఫీసర్ సుగుణ,హెడ్ కానిస్టేబుల్ హరీసింగ్ నాయక్, కానిస్టేబుల్ రాంజీ నాయక్,ఏఈఓ సురేందర్ నాయక్,ఏటీఓ ఫిరాజీ నాయక్,భానోత్ రాజు,వెంకటగిరి తాండా మాజీ సర్పంచ్ పాతులోత్ బాలకిషన్ నాయక్ లను శాలువాలతో సత్కరించారు. అంతకుముందు మండల పరిధిలోని వెంకటగిరి తాండా,టేకులతాండ,లాల్ సింగ్ తాండా లకు చెందిన బంజారాలు పట్టణంలోని ప్రధాన వీధులగుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా గోర్ సమాజ్ నేతలు, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయమని, మహోన్నతమైనదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్‌లో బంజారాలు నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహ రెడ్డి, నేతలు జంగం రమేష్ గౌడ్, చెప్యాల రాజ శేఖర్ రెడ్డి, అజ్గర్, ప్రమోద్, అంజి, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-దౌల్తాబాద్

బంజారా బిడ్డల అభివృద్ధి కోసం సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని వారిని చైతన్య పరచడంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు మధు శ్రీవాత్సవ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సేవాలాల్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలను తనిఖీ చేయడం కోసం వచ్చిన హై పవర్ కమిటీ సభ్యులు హిమబిందు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మ్యాట్రిమోనీ పేరుతో మోసం చేస్తున్న నిందితుడు అరెస్ట్



నవతెలంగాణ-చేర్యాల

మ్యాట్రిమోనీ పేరుతో అమ్మాయిలతో పరిచయం పెంచుకొని డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న నిందితున్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. చేర్యాల సీఐ ఎల్.శ్రీను తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా బేతం చెర్ల గ్రామానికి చెందిన గుమ్మనా వివేకానంద రెడ్డి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అమ్మాయి మ్యాట్రిమోనీ పేరుతో వచ్చిన లింకును ఓపెన్ చేసి అతనితో మాట్లాడి ఒకరికొకరు నచ్చారు. పై నిందితుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని తర్వాత తిరిగి ఇస్తానని విడతలవారీగా అమ్మాయి దగ్గర రూ.5 లక్షల 50 వేలు తీసుకున్న తర్వాత సెల్ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. పెళ్లి పేరుతో పై నిందితుడు మోసం చేశాడని అమ్మాయి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితున్ని పట్టుకొని శనివారం అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఇక్కడనే కాకుండా మ్యాట్రిమోనీ పేరుతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మరికొంతమంది అమ్మాయిల వద్ద నుంచి డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తెలుస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎంజేపీ మహిళ గురుకులంలో సాంకేతిక ప్రయోగశాల



నవతెలంగాణ-వర్గల్

మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతి బాఫూలే మహిళా గురుకులంలో సాంకేతిక ప్రయోగ శాలను ప్రారంభిం చారు. ఈ ప్రయోగశాలను ఎంజేపీ సంస్థల అధికారి సైదులు, పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ శైల తల్లూరి చేతులమీదుగా ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శైల తల్లూరి మాట్లాడుతూ.. ప్రతి మహిళ ఆర్థిక స్వతంత్రం పొందాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాగ్నిజెంట్ సీనియర్ మేయర్ శివ, కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రావు, మెదక్ జిల్లా ఆర్ సిఓ గౌతమ్ కుమార్, పాల్గొన్నారు.

సాయి పబ్లిక్ స్కూల్లో స్వయం పరిపాలన



నవతెలంగాణ-కొండపాక

కొండపాకలోని సాయి పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి బోధన చేశారు. ఎంఈఓగా అక్షిత్, హెచ్‌ఎంగా మహేశ్వర్, పీఈటీగా శివ గణేష్, ఉపాధ్యాయులుగా వర్షిని, వర్ధిని , నికేత, తేజస్విని, రేణుశ్రీ, శివాని, శ్లేషిత, శివకుమారి,రామహంసిక,అటెండర్ గా చరణ్ లు వ్యవహరించారని పాఠశాల కరస్పాండెంట్ దామోదర్ తెలిపాడు.

నర్మెట పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-నంగునూరు

నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం, ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, 2006-07 బ్యాచ్ ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య విగ్రహ ప్రతిష్ట జరిగింది. సరస్వతి దేవి విగ్రహాన్ని 2006-07 పూర్వ విద్యార్థులు వారి బ్యాచ్ గుర్తుగా విగ్రహప్రతిష్ఠకు సహకరించారు.దేశిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులందరిపై ఆ సరస్వతి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టించే మనస్తత్వం మీనాక్షి నటరాజన్ సొంతం

-యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కష్టించే మనస్తత్వం కలిగిన మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రానికి ఇన్చార్జిగా రావడం పార్టీ శ్రేణుల అదృష్టమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మీనాక్షి నటరాజన్ కార్యకర్తల కష్టానికి ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమెతో కలిసి తాను పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జంగం రమేష్ గౌడ్, అజ్గర్, డప్పు గణేష్, సమీర్, నరేష్, శ్రవణ్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జేడ్పీటీసీని పరామర్శించిన సిరిసిల్ల రాజయ్య



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మాజీ జేడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, తల్లి గిరి మధురమ్మ, ఇటీవల మృతి చెందడంతో మృతురాలి కుటుంబాన్ని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.


పేదలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్లు ఉండాలి



నవతెలంగాణ-గజ్వేల్

పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు రిజర్వేషన్ కల్పించాలని బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు నేతి చిన్న సంతోష్ అన్నారు. శనివారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు కుల మతాలను అడ్డం పెట్టుకొని రిజర్వేషన్లను చేస్తున్నాయని అన్నారు. ఒక పార్టీ కులం మరొక పార్టీ మతం పేరిట రాజ్యమేలుతున్నాయని పేర్కొన్నారు. గతంలోనే కాంగ్రెస్ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. కుల మతాలతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ విజయం సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి చేయాలని అడిగితే అక్రమ కేసులా..?



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయాలని మంత్రి కొండ సురేఖను అడిగితే బీఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టడం సరికాదని అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, మీరు దొడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు హైమద్ అన్నారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలులో ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో ప్రజలు వారి సమస్యలను అడిగినందుకు వారిపై కేసులు పెట్టడం సరికాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు, శేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణాలకు విరాళం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా మహంకాళమ్మ, పెద్దమ్మ, నల్లపో చమ్మ దేవాలయాలను నిర్మాణం చేపడుతున్నారు. శనివారం ఆలయాల నిర్మాణానికి తమ వంతు ప్రజ్ఞాపూర్ మాల కుల సంఘం తరున పెర్క పరశురాములు రూ.5116, తమవంతు సాయంగా అందజేసిన రాయపోలు పరశురాములు రూ. 11,116, బత్తుల బాబు రూ. 5116, మాల సంఘం తర్పున విరాళంగా అందించారు. కార్యక్రమంలో తాడెం కనకయ్య, బత్తుల మహేందర్, కోడిమళ్ల మల్లేశం పాల్గొన్నారు.

మజీదులో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా గజ్వేల్ గ్యారా షహీద్ దర్గాలో నాయకులు తుంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకుప్రత్యేక ఫాతిహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు వహీద్, నరసింహారెడ్డి, తంజీముల్ మజీద్ కమిటీ అధ్యక్షులు మతిన్ సుకెందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్, జంగం రమేష్ గౌడ్, శివారెడ్డి, అజ్గర్, షహీద్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.



చేరువంతా గుర్రపుడెక్కే.. ఆహ్లాదం కరువాయే



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని రామసముద్రం చెరువు కట్టపై 2016లో "మిషన్ కాకతీయ మన ఊరు -మన చెరువు పథకం" ద్వారా ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 కోట్లు వెచ్చించి సుందరీకరణ పనులు చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ తాను దుబ్బాకలో చదువుకున్నప్పుడు ఈ చెరువు కట్టపై పద్యాలు రాసేవాడినని దుబ్బాకకు వచ్చినప్పుడు ఓ సభలో చెప్పారు. దాన్ని "మినీ ట్యాంక్ బండ్" వలే తీర్చిదిద్దాలని ఆదేశించడంతో రూ.10 కోట్లతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలెట్టారు. కొన్నేళ్ల కిందట వరకు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రెండు బోట్లను ఏర్పాటు చేయగా ఆ బోట్లలో కొద్ది రోజులు మాత్రమే పట్టణ ప్రజలు ప్రయాణించి ఆహ్లాదం పొందారు.

మూన్నాళ్ల ముచ్చటగా...

ఆ ఆహ్లాదం మూన్నాళ్ల ముచ్చటగానే ముగిసింది. పట్టణంలోని మురుగునీరు రామస ముద్రం చెరువులోకి వచ్చి చేరుతుండడంతో చెరువంతా గుర్రపు డెక్క వ్యాపించింది. పచ్చని పొలం వలే కనిపిస్తున్న గుర్రపుడెక్కతో చెరువులో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతుందని రైతులు చెప్తు న్నారు. దీని నిర్వహణ సరిగా లేక ఆఫీసర్లు పట్టించుకోక పోవడంతో ఆహ్లాదం కాస్త కరువైపోయింది. చెరువంతా మురికి నీరు నిండడంతో ఆక్సిజన్ లెవెల్స్ పడిపోయి చేపల ఎదుగుదలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్గంధం వెదజల్లుతున్న చెరువును శుద్ధి చేయాలని వాకర్స్ కోరుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి గుర్రపు డెక్కను తొలగించాలని, అలాగే చెరువులో బోటు ప్రయాణం ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



విద్యార్థులకు చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-మర్కుక్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరుగుతుందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మర్కుక్ ఎస్ఐ దామోదర్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పాములపర్తిలో విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలన్నారు. షీటీమ్ ప్రాముఖ్యత నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు , బాల్య వివాహాలు , ఇవి టీజింగ్, తదితర అంశాలపై వివరించారు.సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలన్నారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి కుణ్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, రామచంద్రారెడ్డి. మహేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతీఫ్ సైదా,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

బీజేపీకి ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదు

- పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి
- 50 ఓట్లకు ఒకరి బాధ్యత తీసుకోవాలి
- హుస్నాబాద్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కేంద్రంలో అధికారమొస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీకి ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదని, శాసన సభ ,పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి కాంగ్రెస్ జెండా ఎలా ఊపినమో పట్టభద్రులు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం హుస్నాబాద్ తిరుమల గార్డెన్స్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ , నిజామాబాద్ ,అదిలాబాద్ , కరీంనగర్ పట్టభద్రులు కాంగ్రెస్ బలపరి చిన నరేందర్ రెడ్డిని గెలిపించు కోవాలన్నారు. నియోజకవర్గంలో పట్టభద్రుల ఓట్లు 11790 ఉన్నాయని ప్రతి 50 ఓట్లకు ఒకరిని బాధ్యత అప్పగిస్తామన్నారు. సమన్వయం చేసే విధంగా మండల నాయకులు ఒక టీంగా ఏర్పడి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి విజ్ఞప్తి చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో పోటీలోనే లేదన్నారు. బీజేపీ వాళ్ళు ఎవరైనా ఓటు వేయమని అడిగితే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఏమయ్యాయి అని అడగండన్నారు. బీజేపీ అభ్యర్థి ఈ ప్రాంతానికి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బోలిశెట్టి శివయ్య ఎమ్మెల్సీ పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో విద్యుత్ సౌదాను జయప్రదం చేయండి

- జేఏసీ సిద్దిపేట జిల్లా గుంటిపల్లి సధాకర్



నవతెలంగాణ-గజ్వేల్

20వ తేదిన విద్యుత్ సౌధ జయప్రదం చేయాలని ఈరోజు వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిద్దిపేట జిల్లా చైర్మెన్ సధాకర్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నా విద్యుత్ సంస్థలో పనిచేసినటువంటి ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్ ఆఫీస్ సబార్డినేట్ పోస్టులని ఇవ్వాలని అనేక దపాలుగా ఈరోజు పోరాటాలు నిర్వహిస్తూనాము. గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో కార్మికులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 20వ తేదీన విద్యుత్ సౌధ వద్ద సీఎండీకి వేలాది మందితో మెమొరాడం కూడా ఇవ్వడం జరుగుతుంది. అయినా కూడా ఈ సమస్యను పరిష్కరిం చకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వ మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి రాజు, మురళి, అంజనేయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలి

- గురుకుల పాఠశాలలో కొత్త మెనూ అమలు చేయాలి
- విద్యార్థుల సౌకర్యాలను ప్రిన్సిపాల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- గజ్వేల్ మున్సిపల్ పరిధిలో గురుకుల పాఠశాలలో తనిఖీ
- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు మహత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ గురుకులంలో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు తెలుసుకున్నారు. అనంతరం గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లీ పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీలో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్‌కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడుతూ.. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలన్నారు. సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్‌లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయన్నారు. అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్, రివిజన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ థ బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట గజ్వేల్ తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపిడివో, గురుకుల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సర్వేలో పాల్గొనని వారికి మరొక అవకాశం

- మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

నవంబర్‌లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో కొన్ని అనివార్య కారణాలవల్ల సర్వేలో పాల్గొనని కుటుంబాల వారు ఈనెల16 నుండి 28 వరకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 040-21111111 టోల్ ఫ్రీ నెంబర్ కు కుటుంబ సభ్యులు ఎవరైనా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాల్ చేసి గణనను అభ్యర్థించవచ్చునని, డేటా బేస్ లో కాలర్ ఆధార్ లేదా ఫోన్ నెంబర్ ఉందో లేదో ధ్రువీకరించడానికి ప్రాథమిక తనిఖీ చేయబడుతుందని, వివరాలు ఇప్పటికే ఉన్నట్లయితే తదుపరి చర్యలు తీసుకోబడునని తెలిపారు. డేటా బేస్‌లో వివరాలు లేనట్లయితే అభ్యర్థన అధికార పరిధిలోని ధ్రువీకరణ అధికారికి ఫార్వర్డ్ చేయబడుతుందని, ఏస్ ఈఈఈపి సిఏస్ యుఆర్ విఈవై డాట్ సీజీజీ డాట్ జీవోవీ డాట్ ఇన్ లింక్ ద్వారా ఆన్లైన్ ఫారంను డౌన్లోడ్ చేసి పురపాలక సంఘంలో సమర్పించాలని సూచించారు. టోల్ ఫ్రీ ద్వారా కాల్ చేసిన వారికి తమ సిబ్బంది దరఖాస్తులు ఇస్తారని, వివరాలు నమోదు చేసి తిరిగి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు పటిష్టం



నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వం అందిస్తున్న పథకాల తో పాటు సమాజ భాగస్వా మ్యంతో ప్రభుత్వ పాఠశాలలు పటిష్ఠమవ తాయని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరు పల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యా యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, బోధన జరుగుతు న్నాయని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాల ని గ్రామస్తుల కు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందిస్తున్నారని పిల్లలందరినీ చేర్పించాలని తెలిపారు. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలోనే విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష విధానంపై పలు సూచనలు చేశారు . సీఆర్పీ సంతోష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ బహదూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాధురి ఉన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి వ్యవసాయ పాలిటెక్నిక్ క్రీడలు

- బాలుర విభాగంలో తోర్నాల కళాశాల జట్టు విజయం
- బాలికల విభాగంలో జోగిపేట్ కళాశాల జట్టు విజయం



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతిక పోటీలు శనివారంతో ముగిశాయి. ఆ పోటీలకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ వర్సిటీ ఉన్నతాధికారులు హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. సిహెచ్. విద్యాసాగర్, డీన్ అఫ్ అగ్రికల్చర్ డా. కె. ఝాన్సీరాణి, డా. సిహెచ్ వేణుగో పాల్ రెడ్డి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, మధ్య తెలంగాణ మండలం పరిశోదన ఉప సంచా లకులు డా. ఉమారెడ్డి, యూనివర్సిటీ క్రీడా పోటీల పరిశీలకులు సురేష్‌కి తోర్నాల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. శ్రీదేవి అతిదులందరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడల పోటీలను తోర్నలలో నిర్వహించడానికి అవకాశం ఇచ్చి, ఈ కార్యక్రమాన్ని మూడు రోజులు దగ్గరగా ఉండి విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన డా. సిహెచ్ వేణుగోపాల్ రెడ్డికి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, యూనివర్సిటీ క్రీడా పోటీల పరిశీలకులు సురేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. తర్వాత డా, సురేష్ గారు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహించుకో వడానికి దాదాపు నెల రోజులుగా శ్రీదేవి ,వాళ్ళ సిబ్బందికి, విద్యాసాగర్‌కి, యూనివర్సిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసారు. డా. సిహెచ్ వేణుగో పాల్ రెడ్డి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ మాట్లాడుతూ విద్యార్థులు అందరు అన్ని క్రీడలలో పాల్గొని మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని, అన్నారు. తదితరులు మాట్లాడినా రు. ఈ కార్యక్రమంలో అతిదులందరినీ డా. శ్రీదేవి సన్మానించి, జ్ఞాపికలను అందజేసి సత్కరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లోని పది పాలిటెక్నిక్ కళాశాలల ప్రొఫెసర్లు, క్రీడాకారులు, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రొఫెసర్లు, వ్యవసాయ పరిశోదన, విస్తరణ శాస్త్రవేత్తలు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

శివాజీ జయంతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




నవతెలంగాణ-బెజ్జంకి

జిల్లా కేంద్రంలో 19న నిర్వహించనున్న చత్రపతి శివాజీ జయంతోత్సవాల పోస్టరును శనివారం మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం చౌరస్తా వద్ద హిందూ వాహిని విధి ప్రముఖ్ దోనె అశోక్ ఆవిష్కరించారు. జిల్లా శాఖ అధ్వర్యంలో నిర్వహించనున్న ద్విచక్ర వాహన ర్యాలీ, సభకు మండలంలోని యువత పెద్ద ఎత్తున హజరై విజయప్రదం చేయాలని అశోక్ కోరారు. హిందూ వాహిని మండల ప్రముఖ్ అడుకని వీరేశం, ఆరె కుల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు ఇంగాల నాగమల్లేశం, గుజల మహేందర్, స్వామి వివేకానంద యూత్ కో ఆర్డినేటర్ శానగొండ రజనీకాంత్, దొడ్ల ప్రశాంత్, సాన వేణు, బాబురావు, హరీష్, ప్రశాంత్, రాజు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

టీటీడీ సేవలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కోలాటం బ్యాచ్

- టీటీడీ దేవస్థానంలో దాస సాహిత్యంలో ప్రదర్శన
- 4 రోజులు, సుమారు 70 మంది మహిళల ప్రదర్శన





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

దాస సాంస్కృతిక కార్యక్రమం టీటీడీ దేవస్థానం ఎంతో వైభవంగా నిర్వహిస్తుందని దాస సంస్కృతి కార్యక్రమం గురూజీ మొక్కపాడు బ్రహ్మం అన్నారు. శనివారం టీటీడీలో నిర్వహించిన త్రైమాసిక మెట్లోత్సవం కార్యక్రమం లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కోలాటం బ్యాచ్ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా టీటీడీ నిర్వహించే త్రైమాసికమెట్లోత్సవం ఎంతో వైభవంగా కనుల పండుగ జరుగుతుందన్నారు. ఈ దాస సాంస్కృతిక కార్యక్రమాలు భాగంగా ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, భజనల మండలిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. గత రెండు ఏండ్లుగా తెలంగాణ నుండి మేమే స్వయంగా మహిళలను ప్రోత్సహించి టీటీడీల నిర్వహించే కార్యక్రమాలకు శిక్షణ ఇచ్చి ప్రదర్శింపజేస్తున్నామన్నారు. ఇందుకు నల్గొండ జిల్లా వాడపల్లి గ్రామానికి చెందిన మా శెట్టి జ్యోతి శిక్ష శిక్షణరాలుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 70 మంది మహిళలకు శిక్షణ పూర్తి చేయించారన్నారు. వారి సాంస్కృ తిక కార్యక్రమాలను టీటీడీ దేవస్థానంలో నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు ఎంత ఉత్సాహంగా ప్రదర్శన వీక్షించారన్నారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్లు పుట్ట సుభద్ర ప్రొద్దుటూరు అర్చన తో పాటు 70 మంది మహిళలు పాల్గొన్నారు.

లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సిద్దిపేట

చిన్నకోడూర్ లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలో ఎన్నుకున్నట్లు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధ్యక్షులుగా కుండే తిరుపతి బీరయ్య, ఉపాధ్యక్షులుగా బంక చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా పిట్ల పోచయ్య, సహాయ కార్యదర్శిగా గుండు వెంకటేష్, కోశాధికారిగా కోనేటి కర్నాకర్, సహాయ కోశాధికారిగా మిట్టపల్లి భైండ్ల సుధాకర్, సలహాదారులుగా వేములవాడ చందు, ఒగ్గు రమేష్, కన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రొంపల్లి రాజు, ఎలుక అరుణ్ కుమార్, కోనేటి రాజు, తంబలి సంతోష్, ఏదుల దేవేందర్ రెడ్డి, శనిగరం వెంకట్, వనం కనకరాజు, సమన్వయకర్తలుగా కోనేటి మహేష్, మదూరి రాజు, ఎలుక నాగరాజు, వీరిని అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

